గ్రామాల్లో ఎక్కడి పారిశుధ్యం అక్కడే



5 లో..

www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 198, గురువారం 20-8-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి



4వ పేజీలో

## 10 వికెట్లతో సుతార్ సునామి

600వ టెస్టులో భారత్ ఘన విజయం

165 పరుగుల తేడాతో శ్రీలంకపై టీమ్ఇండియా గెలుపు



వార్త 2 లో

## నా జీవితం గురించి రాయడం అంత ఈజీగా లేదు:సోనియా



వార్త 2 లో

## రూ.కోటి విరాళమిస్తేనే రేట్ల పెంపుకు అనుమతి

తెలంగాణలో సినిమా టికెట్ల ధరల రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు



వార్త 2 లో



న్యూఢిల్లీలో బుధవారం ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్ సహా పలువురు సీనియర్ నేతలు

# విద్య, యువత సమస్యలపై కాంగ్రెస్ పోరుబాట

- అయోధ్య విరాళాలపై పోరాటం
- డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా సీడబ్ల్యూసీ తీర్మానం
- ప్రస్తుత సీట్లలోనే మహిళా రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్
- చైనా ఆక్రమణలపై కేంద్రం సమాధానం చెప్పాలి
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ కీలక నిర్ణయాలు

800 నగరాల్లో 'ఛాత్రోం కీ గూంజ్' కార్యక్రమం



కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం డీకే శివకుమార్

విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్ణయించింది. పరీక్షల నిర్వహణలో అవకతవకలు, పేపర్ లీకులు, నియామకాల్లో జాప్యం, నిరుద్యోగం, విద్య ఖర్చుల పెరుగుదల వంటి అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించింది

**న్యూఢిల్లీ :**విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్ణయించింది. పరీక్షల నిర్వహణలో అవకతవకలు, పేపర్ లీకులు, నియామకాల్లో జాప్యం, నిరుద్యోగం, విద్య ఖర్చుల పెరుగుదల వంటి అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించింది. రాహుల్‌గాంధీ చేపట్టిన 'ఛాత్రోం కీ గూంజ్' కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా 800 నగరాలకు విస్తరించాలని నిర్ణయించారు.న్యూఢిల్లీలో బుధవారం ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ,

మిగతా 2లో..

# 22ఏ బాధితులకు ఆందోళన వద్దు

ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తాం • ప్రతి కేసును వేగంగా పరిష్కరించాలి

అధికారులకు టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశం



**హైదరాబాద్,ఆగస్టు19 :** నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న గందరగోళానికి త్వరితగతిన తెరదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ విధానంలో చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 22/ఏ జాబితాలో భూమి ఉందనే ఒక్క కారణంతోనే రిజిస్ట్రేషన్ దరఖాస్తులను తిరస్కరించవద్దని, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి 22/ఏ అంశంపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్లు సబ్ రిజిస్ట్రార్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ. 22/ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతో మాత్రమే రిజిస్ట్రేషన్‌ను నిలిపివేయడం లేదా తిరస్కరించడం చేయవద్దని ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించాలని

మిగతా 2లో..

## 'సర్' పేరుతో భారీగా ఓట్ల తొలగింపు

- కేంద్ర ప్రభుత్వానివి కుట్రపూరిత రాజకీయాలు
- ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి
- ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలి : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## నీట్ పరీక్షల వ్యవస్థ మరింత పకడ్బందీగా..

క్వశ్చన్ బ్యాంకులు.. వాహనాలకు జీపీఎస్ ట్రాకర్లు

**న్యూఢిల్లీ:**నీట్ పరీక్షల నిర్వహణ కోసం సరికొత్తగా తీసుకువచ్చిన భద్రతా నిబంధనలు అత్యంత పకడ్బందీగా ఉన్నాయని కేంద్రం సుప్రీం కోర్టుకు వెల్లడించింది. వాటిని ఛేదించడం కష్టమని పేర్కొంది. 'పలువురు నిపుణులు కలిసి క్వశ్చన్ బ్యాంకును తయారు చేస్తారు. అందులో నుంచి పరీక్షలో ఏ ప్రశ్నలు వస్తాయనే విషయం వారికి కూడా తెలియదు. నీట్ ప్రశ్నపత్రాలను రవాణా చేసే వాహనాలకు జీపీఎస్ వ్యవస్థలు అమర్చాం. ఇవి వాహనంలోని చిన్న కదలికలను కూడా రికార్డ్ చేస్తాయి. దీనివల్ల రవాణా

మిగతా 2లో..

## 'నీట్'లో సంస్కరణలపై సుప్రీంలో విచారణ

వార్త 2 లో

## బాలికల అక్రమ రవాణా కేసులో 33 మందికి శిక్షలు

ఐదుగురికి జీవిత ఖైదు.. మరో 28 మందికి వివిధ శిక్షలు

9 మంది బాధిత బాలికలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల పరిహారం

సీఐడీ మహిళా భద్రత విభాగం దర్యాప్తుతో కేసులో కీలక తీర్పు



**హైదరాబాద్ :**బాలికల అక్రమ రవాణా, వ్యభిచారంలోకి నెట్టడం, లైంగిక దోపిడీకి పాల్పడిన కేసులో 33 మంది నిందితులను దోషులుగా నిర్ధారిస్తూ హైదరాబాద్ హకాభవన్‌లోని పోక్సో ప్రత్యేక సెషన్స్ కోర్టు (ఎఫ్‌టీఎస్‌సీ)బుధవారం తీర్పు వెలువరించింది. వీరిలో ఐదుగురికి జీవిత ఖైదు విధించింది. మరో 28 మందికి వివిధ కాలపరిమితులతో కఠిన కారాగార శిక్షలు విధించింది .సీఐడీ హైదరాబాద్ పోలీస్‌స్టేషన్ లో 2015 లో నమోదైన క్రైం నంబర్ 14/ 2015కు సంబంధించిన కేసులో విచారణ పూర్తయింది. మహిళల భద్రత విభాగం ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగిన ఈ కేసులో పోక్సో చట్టం, ఐపీసీ, ఇమ్మోరల్ ట్రాఫిక్ (ప్రివెన్షన్) యాక్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టంలోని వివిధ సెక్షన్ల కింద అభియోగాలు నమోదయ్యాయి. 2015 జులై 17న బాధితురాలు సీఐడీని ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. గ్రామంలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న ఆమెకు పరిచయస్తుడైన వ్యక్తి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. అనంతరం ఆమెను ఏ1 నుంచి ఏ3 నిందితులకు పరిచయం చేసి వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొంది. అక్కడ ఆమెను బలవంతంగా వ్యభిచారంలోకి నెట్టడంతోపాటు పలువురితో లైంగికంగా సంబంధాలు పెట్టుకునేలా ఒత్తిడి చేసినట్లు

మిగతా 2లో..



తెలంగాణ ఇంటర్ బోర్డు కార్యాలయంలో

## విజిలెన్స్ సోదాలు

రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు.. కొండా సురేఖ కుమార్తెకు

## కాంగ్రెస్ నోటీసులు

## సిమ్ కార్డు రూల్స్ కఠినతరం..

ఫొటో చెక్ తప్పనిసరి

వార్త 2 లో

# విద్యార్థులే ప్రిన్సిపాల్ హంతకులు

- రూపారెడ్డి హత్య కేసులో సంచలన విషయాలు
- దారుణానికి ఒడిగట్టిన అదే స్కూల్‌లోని ఇద్దరు టెన్త్ స్టూడెంట్స్
- జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం ప్రిన్సిపల్ హత్య
- వివరాలు వెల్లడించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్





సంచలనం సృష్టించిన నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలోని నాగార్జున స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య కేసులో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ కీలక విషయాలు వెల్లడించారు. జల్సాలకు అలవాటు పడిన ఇద్దరు విద్యార్థులు ప్రిన్సిపల్ ఇంటికి దొంగతానికి వెళ్లారని చెప్పారు. ఈ క్రమంలో గోడదూకి ఇంట్లో ప్రవేశించి చోరీకి పాల్పడిన విద్యార్థిని రూపారెడ్డి గుర్తించడంతో తన వెంట తీసుకెళ్లిన కత్తితో ఆమెను హత్య చేశాడన్నారు. స్కూల్ ఫీజుల వసూళ్లు జరుగుతుండటంతో ప్రిన్సిపల్ ఇంట్లో డబ్బు ఉంటుందని భావించి ఐదు రోజుల ముందు నుంచే చోరీకి ప్లాన్ చేశా రన్నారు. నల్గొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో హత్య కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు.'

వివరాలు 2లో..



## ప్రజల ఆస్తులకు రక్షణగా నిలుస్తాం

22ఏ భూముల అంశంలో పొంగులేటిని బర్తరఫ్ చేయాలి: హరీశ్‌రావు

**హైదరాబాద్:** ప్రభుత్వం మెడలు వంచి ప్రజల ఆస్తులకు రక్షణగా ఉంటామని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. 22ఏ నిషేధిత భూముల జాబితా అంశంపై తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 30, 40 ఏళ్లుగా లేని సమస్య ఇప్పుడే ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. "22ఏ జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లు

మిగతా 2లో..



## ఆస్పత్రిలో చికిత్స కోసం వచ్చి.. అగ్నికి ఆహుతై..

కోల్‌కతా హోటల్‌లో అగ్నిప్రమాదంలె 9మంది మృత్యువాత

మృతులంతా చికిత్స కోసం వచ్చిన బంగ్లాదేశీయులుగా గుర్తింపు

**కోల్‌కతా,ఆగస్ట్19:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని మీర్జా గాలిబ్ వీధిలో ఉన్న ఓ హోటల్‌లో మంగళవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఆ దుర్ఘటనలో 9 మంది చనిపోయినట్లు పోలీసులు వెల్లడించారు. రాత్రి 1.45 నిమిషాలకు ప్రమాదం చోటుచేసుకున్నది. అగ్నిమాపక సిబ్బంది తో పాటు పోలీసులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. గాయపడ్డవారిని సమీప ఆస్పత్రికి తీసుకెళ్లారు. దట్టమైన పొగ కమ్ముకోవడం వల్ల పై అంతస్తులకు చేరుకోవడానికి అగ్నిమాపక సిబ్బంది ఇబ్బందిపడింది.

# యుద్ధం ముదిరితే ఐరోపానూ వదలం



అక్కడి అమెరికా సైనిక స్థావరాలపైనా దాడికి ఇరాన్ సన్నాహాలు?

**టెహ్రాన్:** అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఒకవేళ యుద్ధం మరింత తీవ్ర రూపం దాల్చితే.. ఐరోపాలోని అమెరికా సైనిక లక్ష్యాలపైనా దాడులు చేసేందుకు ఇరాన్ సన్నాహాలు చేస్తోందని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చా యి. బల్గేరియా, సైప్రస్ సహా ఆగ్నేయ ఐరోపాలోని అమెరికా ఆస్తులపై దాడులకు గల అవకాశాలను టెహ్రా న్ బలగాలు అంచనా వేస్తున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ తెలిపాయి.అమెరికా భారీ దాడులు చేపడితే.. పశ్చిమాసియాను దాటి ఆ దేశ సైనిక ఆస్తు లు, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకునే అవకా శాలు లేకపోలేవని ఇరాన్ కమాండర్లు హెచ్చరించారు. తమ 'బెజ్‌మెర్' వైమానిక స్థావరాన్ని వినియోగించుకునేందుకు యూఎస్ ఇంధన విమానాలకు బల్గేరియా ఇటీవల అనుమతినిచ్చింది. ఈ నేపథ్యంలో బల్గేరియాలోని అమెరికా ఆస్తులను ఇరాన్ లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉన్నట్లు మీడియా కథనాలు తెలిపాయి. సైప్రస్‌ను కూడా టార్గెట్‌గా పరిగణించినట్లు సమాచారం. అదేవిధంగా.. హర్మూజ్ జలసంధి గుండా వెళ్లే సముద్రగర్భ కేబుళ్లపై దాడి చేసే అవకాశాన్ని కూడా ఇరాన్ దళాలు పరిశీలించాయని పేర్కొన్నాయి.ఇదిలా ఉండగా.. ఈ ఏడాది మొదటి నాలుగు నెలల్లో ఇరాన్‌కు రూ.70 వేల కోట్లకుపైగా చమురు సంబంధిత విదేశీ మారకద్రవ్యం సమకూరినట్లు స్థానిక వార్తాసంస్థ తెలిపింది. గత ఏడాది ఇదే కాలంలో వచ్చిన ఆదాయంతో పోలిస్తే ఇది 1.5 రెట్లు అధికమని ఇరాన్ చమురుశాఖ సమాచారాన్ని ఉటంకించింది.

## రైలు, రహదారి మౌలిక సదుపాయాలకు పెద్దపీట

రూ.13,041 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేబినేట్ ఆమోదం

**న్యూఢిల్లీ,ఆగస్ట్19 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో రైలు, రహదారి మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేలా మొత్తం రూ.13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిలో నాలుగు రైల్వే బహుళ మార్గాల ప్రాజెక్టులు కాగా, మరొకటి బిహార్‌లో రహదారి ప్రాజెక్టు. కేంద్ర కేబినెట్ ఆమోదించిన నాలుగు రైల్వే ప్రాజెక్టుల మొత్తం వ్యయం సుమారు రూ.9,450 కోట్లు. ఇవి నాలుగు రాష్ట్రాల్లో రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు రద్దీని తగ్గించేందుకు ఉద్దేశించినవి.

మిగతా 9 లో..



## జమ్మూకశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం

అమెరికా రాయబారి సెర్గియో

కశ్మీర్ సమస్యను అమెరికా పరిష్కరించదు : ఒమర్ అబ్దుల్లా

**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పష్టం చేశారు. కేంద్రం, జమ్మూకశ్మీర్ యంత్రాంగం భద్రతను మెరుగుపరిచేందుకు తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. ఈ నేపథ్యంలోనే అమెరికా తన ప్రయాణ హెచ్చరికను మరోసారి సమీక్షించే అవకాశం ఉందని వెల్లడించారు. జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో శ్రీనగర్‌లో భేటీ అనంతరం గోర్ మీడియాతో మాట్లాడారు. 2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత, అలాగే 2025లో పహల్గాంలో ఉగ్రదాడి

## రూ.కోటి విరాళమిస్తేనే రేట్ల పెంపుకు అనుమతి

హైదరాబాద్ :తెలంగాణలో సినిమా థియేటర్ల టికెట్ రేట్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. నాన్ ఏసీ, ఏసీ థియేటర్లతోపాటు స్పెషల్ థియేటర్లు, మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ల ధరలపై కనిష్ఠ, గరిష్ఠ పరిమితులు నిర్ణయించింది. ఉత్తర్వుల్లో పేర్కొన్న వివరాల ప్రకారం టికెట్ల ధరలు ఇలా ఉన్నాయి. నాన్ ఏసీ థియేటర్లలో.. నాన్ ప్రీమియం కేటగిరీ టికెట్ల ధర కనిష్ఠంగా రూ.30, గరిష్ఠంగా రూ.70. ప్రీమియం టికెట్ల ధర కనిష్ఠంగా రూ.50, గరిష్ఠంగా రూ.100.ఏసీ థియేటర్లలో.. నాన్ ప్రీమియం కేటగిరీ టికెట్ల ధర కనిష్ఠంగా రూ.50, గరిష్ఠంగా రూ.150. ప్రీమియం కేటగిరీ టికెట్ల ధర కనిష్ఠంగా రూ.100, గరిష్ఠంగా రూ.200.స్పెషల్ థియేటర్లలో.. నాన్ ప్రీమియం కేటగిరీ టికెట్ రేట్లు కనిష్ఠంగా రూ.100, గరిష్ఠంగా రూ.250. ప్రీమియం రిక్లయినర్లకు కనిష్ఠంగా రూ.200, గరిష్ఠంగా రూ.300.మల్టీప్లెక్స్‌ల్లో.. రెగ్యులర్ టికెట్లు కనిష్ఠంగా రూ.100, గరిష్ఠంగా రూ.250. రిక్లయినర్లకు కనిష్ఠంగా రూ.200, గరిష్ఠంగా రూ.300గా ప్రభుత్వం నిర్ణయించింది.

ఉత్తర్వుల్లో పేర్కొన్న మరికొన్ని అంశాలు..

7.1 సరౌండ్ సౌండ్ వ్యవస్థ, 2ఐ/4ఐ ప్రొజెక్షన్, కనీసం 75 అడుగుల తెర ఉండే థియేటర్లకు స్పెషల్ థియేటర్లుగా గుర్తింపు.ప్రతి థియేటర్లో ఉదయం 8 గంటల నుంచి అర్ధరాత్రి 1 గంట వరకు ఐదు షోలకు అనుమతి.ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటల మధ్య ఒక షోలో చిన్న సినిమా ప్రదర్శనకు అవకాశం ఇవ్వాలి.పరిమిత బడ్జెట్‌తో తీసే చిన్న సినిమాలకూ పండుగల సమయంలో ప్రాధాన్యం ఇవ్వాలి.రూ.100 కోట్లకుపైగా పెట్టుబడితో తీసే చిత్రాలకు సూపర్ హై బడ్జెట్ సినిమాలుగా గుర్తింపు.సూపర్ హై బడ్జెట్ చిత్రాలకు మొదటి 10 రోజులపాటు మాత్రమే టికెట్ ధరలు పెంచుకునే అవకాశం.సినీ కార్మిక సంక్షేమ నిధికి రూ.1 కోటి విరాళం ఇచ్చే చిత్రాలకే టికెట్ ధరల పెంపు.పేద, మధ్య తరగతి ప్రేక్షకుల కోసం మల్టీప్లెక్స్‌లు సహా ప్రతి థియేటర్లో 25 శాతం సీట్ల కేటాయింపు.ఆన్లైన్ టికెట్ బుకింగ్లో ఏసీ థియేటర్లకు రూ.5, నాన్ ఏసీ థియేటర్లకు రూ.3 నిర్వహణ ఛార్జీలుగా ఖరారుఎయిర్ కూల్డ్ థియేటర్లను రెండేళ్లలో ఏసీ థియేటర్లుగా మార్చుకోవాలి.

## కొండా సురేఖ కుమార్తెకు కాంగ్రెస్ నోటీసులు

హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్‌కు కాంగ్రెస్ పార్టీ నోటీసులు జారీ చేసింది. దీనిపై మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఆదేశించింది. కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మిత చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్ఠానం పార్టీ టికెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గా పరకాల నుంచే బరిలో దిగుతానని ఆమె అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఉద్దేశించి కూడా పలు విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో వివరణ కోరుతూ టీపీసీసీ నోటీసులు జారీ చేసింది.మరోవైపు వనపర్తి నియోజకవర్గంలో ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి సైతం టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ నోటీసులు జారీ చేసింది. మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఎల్బీ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నేత జక్కిడి ప్రభాకర్‌రెడ్డిపై టీపీసీసీ సస్పెన్షన్ వేటు వేసింది. పలువురిని వ్యక్తిగతంగా దూషించడంతో ఆయన్ను సస్పెండ్ చేసింది.

## ప్రజల ఆస్తులకు రక్షణగా నిలుస్తాం

చేసి మళ్లీ 22ఏ జాబితాలో పెట్టారట. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటికి రియల్ ఎస్టేట్ తెలిస్తే.. బీఆర్ఎస్‌కు పోరాటం తెలుసు. సమస్యను పరిష్కరిస్తారా.. ప్రజల కాళ్ల కింద నలిగిపోతారా?ఒక్క ఎకరా కూడా 22ఏ కింద పెట్టలేదని 10 రోజుల క్రితం పొంగులేటి చెప్పారు. ఇప్పుడు అధికారులు తప్పు చేశారంటున్నారు. నిషేధిత జాబితా గురించి 4 నెలల క్రితమే సీఎం రేవంత్‌కు చెప్పానని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. ఆయన చెప్పినపుడే సీఎం ఎందుకు స్పందించలేదు?రేవంత్, పొంగులేటికి తెలిసే జరిగిందని స్పష్టంగా అర్థమవుతోంది. కోట్లాది ప్రజల ఆస్తులను ఇలా పెట్టే ధైర్యం అధికారులకు ఉంటుందా?చీటికి మాటికి విచారణలు చేసే రేవంత్‌రెడ్డి.. దీనిపై ఎందుకు స్పందించడం లేదు?సీఎంకు సంబంధం లేకపోతే పొంగులేటిని బర్తరఫ్ చేయాలి. 22ఏలో ఏయే భూములు పెట్టారో వాటిని తొలగిస్తే సరిపోతుంది. ప్రభుత్వం స్పందించకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం" అని హరీశ్‌రావు హెచ్చరించారు.

## మరింత పకడ్బందీగా నీట్ పరీక్షల వ్యవస్థ

సమయంలో అధికారులు పర్యవేక్షించగలుగుతారు' అని కేంద్రం వెల్లడించింది.పేపర్ లీక్‌లు అనేవి వ్యవస్థాగత సమస్య అని.. వాటిని నివారించడానికి సంస్థాగత మార్పులు అవసరమని రాధాకృష్ణన్ కమిటీ చెప్పిందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వారు చెప్పింది అక్షరసత్యమని పేర్కొంది. నీట్ పరీక్ష సంస్కరణలపై రాధాకృష్ణన్ ప్యానెల్, నందన్ నీలేకని కమిటీ చేసిన సిఫార్సులను అమలు చేయడానికి ఏం చర్యలు తీసుకున్నారని జాతీయ పరీక్షల సంస్థ (ఔంం)ను ప్రశ్నించింది. వాటిని వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. ప్రశ్నపత్రాల లీకేజీ, పరీక్షల్లో అవకతవకలు బయటపడుతున్న నేపథ్యంలో పరీక్షల వ్యవస్థ సమూల ప్రక్షాళనకు జాతీయ పరీక్షల సంస్థ (ఔంం) శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే 50మందికిపైగా సిబ్బందిని తొలగించింది. సైబర్ భద్రత, సైకోమెట్రిక్స్, ప్రశ్నపత్రాల రూపకల్పన, ఇతర ప్రత్యేక విభాగాల కోసం ప్రైవేట్ రంగం నుంచి కూడా నిపుణులను తీసుకువస్తున్నట్లు వెల్లడించింది. ప్రశ్నపత్రాల గోప్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక గదులు, ఎయిర్-గ్యాప్డ్ సిస్టమ్స్ (ఇంటర్నెట్‌తో సంబంధం లేని వ్యవస్థలు), పరికరాలను భద్రపరిచే విధానాలను పూర్తిగా పునర్ వ్యవస్థీకరిస్తున్నట్లు తెలిపింది.

## 'నీట్'లో సంస్కరణలపై సుప్రీంలో విచారణ

న్యూఢిల్లీ,ఆగస్ట్19 :నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థలో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడింది. ఎన్‌టీఏలో చేపట్టిన సంస్థాగత సంస్కరణలు, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షల పారదర్శకత, సైబర్ భద్రత తదితర అంశాలపై పూర్తి వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీంకోర్టు కోరింది. కేవలం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం ఈ వ్యవహారాన్ని విచారిస్తోంది. ఎన్‌టీఏలో సంస్కరణలను తాము పర్యవేక్షిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా వ్యవస్థాగత మార్పులు అవసరమని పేర్కొంది. ఎన్టీఏను సంస్థాగతంగా బలోపేతం చేయాలని, నీట్ పరీక్షల భద్రతకు శాశ్వత కమిటీ అవసరమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. విద్యార్థుల భవిష్యత్తు, విశ్వసనీయత కోసం ఎన్టీఏలో నిర్మాణాత్మక మార్పులు చేయాలని సూచించింది. నీట్-2026 ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో పరీక్ష రద్దు చేయాల్సి రావడం, విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల తర్వాత ఎన్టీఏ పనితీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తు లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్టీఏలో శాశ్వత సంస్కరణలు అమలు చేయడంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

## తెలంగాణ ఇంటర్ బోర్డు కార్యాలయంలో విజిలెన్స్ సోదాలు

హైదరాబాద్ : నాంపల్లిలోని తెలంగాణ ఇంటర్ బోర్డు కార్యాలయంలో విజిలెన్స్ సోదాలు జరుగుతున్నాయి. గత నాలుగు గంటలుగా విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం తనిఖీలు కొనసాగిస్తోంది. 2019 ఇంటర్ ఫలితాల వ్యవహారంలో గ్లోబరీనా సంస్థ అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. మార్కుల్లో తప్పులు దొర్లడంతో పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో సీఎం ఆదేశాలతో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రంగంలోకి దిగింది. ఇంటర్ బోర్డు మాజీ కార్యదర్శి అశోక్‌ను విజిలెన్స్ అధికారులు విచారిస్తున్నారు.

# విద్య,యువత సమస్యలపై కాంగ్రెస్ పోరుబాట



సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్ సహా పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పాలిత తెలంగాణ, కేరళ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రులు విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు, ఇతర వర్గాలతో నెలరోజుల పాటు సంప్రదింపులు నిర్వహించి తమ రాష్ట్రాలకు అనుగుణంగా విద్యా సంస్కరణల ప్రణాళిక రూపొందించాలని సీడబ్ల్యూసీ సూచించింది. మరోవైపు హల్ద్వానీలో మల్లికార్జున ఖర్గే సభ అనంతరం జరిగినట్లు కాంగ్రెస్ ఆరోపించిన 'శుద్ధీకరణ' ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్షమాపణ చెప్పాలని సీడబ్ల్యూసీ డిమాండ్ చేసింది. ఈ ఘటన సామాజిక వివక్షను ప్రతిబింబిస్తోందని కాంగ్రెస్ విమర్శించింది.లోక్‌సభ స్థానాల సంఖ్యను 543కే పరిమితం చేసి, అదే సంఖ్యలో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అలాగే పార్టీ కార్యక్రమాల్లో ఇకపై వందేమాతరం తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని నిర్ణయించింది. యువత, విద్యార్థుల సమస్యలను జాతీయ రాజకీయ అజెండాగా మార్చడంతో పాటు రాబోయే ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే దిశగా సీడబ్ల్యూసీ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

**పలు కీలక అంశాలపై నిర్ణయాలు**

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో పలు కీలక అంశాలపై పార్టీ నిర్ణయాలు తీసుకుంది. జాతీయ గీతం 'వందేమాతరం' విషయంలో 1937లో తీసుకున్న నిర్ణయాన్నే కొనసాగించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. పార్టీ కార్యక్రమాల్లో ఇకపై వందేమాతరంలోని తొలి రెండు పద్యాలను మాత్రమే ఆలపించాలని స్పష్టం చేసింది. అదే సమయంలో రామమందిరం విరాళాల అంశంపై దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. ఈ అంశాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలకు ఆదేశాలు ఇవ్వాలని నిర్ణయించింది. సీడబ్ల్యూసీ సమావేశంలో మొత్తం 88 మంది నాయకులు పాల్గొన్నారని, 33 మంది నేతలు చర్చల్లో తమ అభిప్రాయాలను వెల్లడించారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణుగోపాల్ తెలిపారు. కార్యసమితి సభ్యులతో పాటు శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల్లో తెలంగాణ సీఎం ఎ. రేవంత్‌రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్, హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుక్కు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పాల్గొన్నారు.

రామమందిరం విరాళాల అంశంపై దేశవ్యాప్త పోరాటం

సీడబ్ల్యూసీ సమావేశం అనంతరం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మీడియాతో మాట్లాడుతూ.. రామమందిరానికి సంబంధించిన విరాళాల చోరీ అంశాన్ని తీవ్ర ఆందోళన కలిగించే విషయంగా అభివర్ణించారు. ఈ అంశం ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని ఆయన పేర్కొన్నారు. రామమందిరాన్ని ఉపయోగించుకుని ప్రజలను విభజించేందుకు ప్రయత్నిస్తున్న వారు ఇప్పుడు పూర్తిగా బయటపడిపోయారని ఆరోపించారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ క్షేత్రస్థాయికి తీసుకెళ్లనుందని వేణుగోపాల్ తెలిపారు. రామమందిరం విరాళాల అంశంపై దేశవ్యాప్తంగా నిరసనలు నిర్వహించాలని సీడబ్ల్యూసీ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలకు సూచించినట్లు వెల్లడించారు.

**పేపర్ లీకుల అంశంపై కాంగ్రెస్ చర్చ**

సీడబ్ల్యూసీ సమావేశంలో పేపర్ లీకుల అంశంపైనా సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. పేపర్ లీకులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన ఉద్యమాలు, వాటిని ఎదుర్కొనే విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై సమావేశంలో చర్చించినట్లు చెప్పారు. విద్యార్థులు, యువత భవిష్యత్తుతో ముడిపడి ఉన్న పేపర్ లీకుల సమస్యపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని కాంగ్రెస్ ఆరోపించింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్షాలు విజయవంతంగా పనిచేశాయని, ప్రభుత్వం అనేక అంశాల్లో ఒత్తిడికి గురైందని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో బలంగా లేవనెత్తడంలో ప్రతిపక్ష కూటమి కీలక పాత్ర పోషించిందని తెలిపారు.

**అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా అంశంపై చర్చ**

సీడబ్ల్యూసీ సమావేశంలో అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా చొరబాట్ల అంశంపైనా చర్చ జరిగింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై కాంగ్రెస్ విమర్శలు చేసింది. చైనా విషయంలో కేంద్రం 'లొంగుబాటు విధానం' అవలంబిస్తోందని కాంగ్రెస్ ఆరోపించింది. అరుణాచల్‌ప్రదేశ్ సరిహద్దు అంశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ పోరాటంలో భాగంగా తీసుకెళ్లాలని పార్టీ నిర్ణయించింది. ఈ అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించాలని కాంగ్రెస్ భావిస్తోంది.

**మహిళా రిజర్వేషన్‌పై కాంగ్రెస్ వైఖరి**

మహిళా రిజర్వేషన్ అంశంపైనా సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చ జరిగింది. మహిళలకు రిజర్వేషన్ కల్పించాలన్న తమ డిమాండ్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని పార్టీ పునరుద్ఘాటించింది. ప్రస్తుతం ఉన్న లోక్‌సభలోని 543 స్థానాల ప్రాతిపదికన మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మహిళా రిజర్వేషన్ అమలులో జాప్యం చేయకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

**ఓబీసీ కాలమ్ లేకపోవడంపై కాంగ్రెస్ అభ్యంతరం**

కుల గణనకు సంబంధించిన ప్రశ్నావళిలో ఓబీసీ కాలమ్ లేకపోవడంపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ.. కుల గణనలో ఓబీసీలకు ప్రత్యేక కాలమ్ లేకపోవడంపై గతంలోనూ పార్టీ ఆందోళన వ్యక్తం చేసిందని తెలిపారు. ఈ అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసినట్లు చెప్పారు. ఓబీసీలకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించకుండా కుల గణన నిర్వహించడం వల్ల ప్రభుత్వ ఉద్దేశాలపై అనుమానాలు తలెత్తుతున్నాయని వేణుగోపాల్ ఆరోపించారు. కుల గణన ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం బలహీనపరిచే ప్రయత్నం చేస్తోందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుల గణనలో ఓబీసీలకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పేర్కొంది. ఈ అంశాన్ని మరోసారి బలంగా లేవనెత్తుతామని వేణుగోపాల్ తెలిపారు.

**కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు వ్యూహం**

సీడబ్ల్యూసీ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. వందేమాతరం అంశం నుంచి రామమందిరం విరాళాలు, పేపర్ లీకులు, విద్యా వ్యవస్థ, చైనా అంశం, మహిళా రిజర్వేషన్, కుల గణన వరకు పలు అంశాలపై పార్టీ తన వైఖరిని స్పష్టం చేసింది. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కాంగ్రెస్ భావిస్తోంది. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలను మరింత చురుకుగా పనిచేయించాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను విస్తరించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలుస్తోంది.

**రాబోయే ఎన్నికలపై దృష్టి**

సీడబ్ల్యూసీ సమావేశంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ వ్యూహంపైనా చర్చ జరిగినట్లు సమాచారం. ప్రజల్లో చర్చ జరుగుతున్న అంశాలను రాజకీయంగా ముందుకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ భావిస్తోంది. విద్యార్థులు, యువత, మహిళలు, ఓబీసీలు, రైతులు వంటి వర్గాలకు సంబంధించిన అంశాలను ప్రధానంగా ప్రస్తావించాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని నేతలకు సూచించినట్లు వెల్లడించారు.

**సీడబ్ల్యూసీ సమావేశంలో తెలంగాణకు ప్రాధాన్యం**

న్యూఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సమావేశానికి హాజరయ్యారు. కాంగ్రెస్ పాలనలో ఉన్న రాష్ట్రాల పనితీరు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ బలోపేతంపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. రాష్ట్రాల్లో ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకత్వం సూచించినట్లు తెలుస్తోంది.

**'శుద్ధీకరణ' ఘటనపై సీడబ్ల్యూసీలో చర్చ**

ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కార్యక్రమం అనంతరం జరిగినట్లు ఆరోపిస్తున్న 'శుద్ధీకరణ' ఘటనపై కూడా సీడబ్ల్యూసీలో చర్చ జరిగింది. ఈ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు.

## నా జీవితం గురించి రాయడం అంత ఈజీగా కాలేదు'

న్యూఢిల్లీ : దశాబ్దాలపాటు ప్రజా జీవితంలో ఉన్న కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ తన వ్యక్తిగత జీవితం గురించి తొలిసారి మనసు విప్పనున్నారు. 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పేరిట తన ఆత్మకథను తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. అది నవంబర్ 10న ప్రచురితం కానుంది. ఈ నేపథ్యంలో సోనియా మాటలను ప్రచురణకర్త ఆల్‌ఫ్రెడ్ గుర్తుచేసు కున్నారు.సోనియా అనూహ్యంగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. అప్పటివరకు ప్రజాజీవితానికి దూరంగా ఉన్న తనను.. హృదయవిదారక ఘటనలు, నష్టాలు రాజకీయాలవైపు లాగాయని సోనియా గుర్తుచేసుకు న్నారు. ఈ ఆత్మకథ రాయడం, తన మనసులోతుల్లో దాచుకున్న అనుభవాలను రాబట్టడం అంత సులువుగా జరగలేదన్నారు. తన ప్రయాణంలోని ఆనందాలు, నిరాశల సమాహారమే ఈ పుస్తకం అని పేర్కొన్నారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జీవిత భాగస్వామిగా, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతగానే సోనియాగాంధీ అందరికీ సుపరిచితురాలు. రాజీవ్‌తో ప్రేమ, పెళ్లి, భారత్‌కు రా వడం, ఇలా తన జీవితానికి సంబంధించి ఎన్నో విశేషా లను ఈ పుస్తకం రూపంలో వెల్లడించను న్నారు. తన అత్త, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య, ఆ తర్వాత భర్త రాజీవ్‌గాంధీ హత్య తన జీవితాన్ని ఎలా మార్చాయో పుస్తకంలో ప్రస్తావించారు.

## 10 వికెట్లుతో సుతార్ సునామి..

**గాలె :**శ్రీలంకతో తొలి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. 372 పరుగుల లక్ష్య ఛేదనలో శ్రీలంక 206 పరుగులకే ఆలౌటైంది. దీంతో 165 పరుగుల తేడాతో టీమ్‌ఇండియా గెలిచింది. రెండు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. మానవ్ సుతార్ ఫైఫర్ (6/55) నమోదు చేశాడు. భారత్‌కు ఇది 600వ టెస్టు మ్యాచ్. ఇక, రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక బ్యాటర్లలో సోనాల్ దినుష (84), ధనంజయ డిసిల్వా (59) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్ 6, ప్రసిద్ధ్ కృష్ణ 2.. సిరాజ్, జడేజా చెరో వికెట్ తీశారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 462 పరు గులు చేయగా.. శ్రీలంక 284 పరుగులకే పరిమిత మైంది. రెండో ఇన్నింగ్స్‌లో టీమ్‌ఇండియా 193 పరుగు లు చేసింది. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి మానవ్ సుతార్ 10 వికెట్లు పడగొట్టాడు. దేవదత్ పడిక్కల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. ఇక డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ స్థానం మారనప్పటికీ.. పర్సంటేజీని మాత్రం బాగా పెంచుకుంది.

# 22ఏ బాధితులకు ఆందోళన వద్దు

ఆదేశించారు. సంబంధిత భూమి 22/ఏ నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చింది? అందుకు సంబంధించిన రికార్డులు ఏమి చెబుతున్నాయి? ప్రస్తుతం భూమి వాస్తవ పరిస్థితి ఏమిటి? హక్కుదారుడి వద్ద ఉన్న పత్రాలు ఏమిటి? గతంలో జరిగిన రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ రికార్డుల్లోని వివరాలు ఏమిటి? వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేని వాటికి రిజిస్ట్రేషన్ ఎందుకు సాధ్యం కాదో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని, నిబంధనల ప్రకారం ముందుగా చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజును తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 22/ఏభూముల విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు, ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను కూడా పరిరక్షిస్తూ, ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 22/ఏ సమస్యను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తున్న ప్రభుత్వ చర్యలకు లబ్ధి పొందిన కొందరు తమ అనుభవాన్ని వెల్లడించారు.

## 'సర్' పేరుతో భారీగా ఓట్ల తొలగింపు

ఖమ్మం,ఆగస్టు19 : కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ఎస్ఐఆర్ అనే పక్రియను అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీతో కలిసి భాజపా కుట్రలు చేస్తోందన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు ఎస్ఐఆర్ అనే భూతాన్ని చూపి భారీగా ఓట్ల తొలగింపుకు తెరలేపిందన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పీఏసీ సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల కో ఇన్చార్జి సచిన్ సావంత్, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ,పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసా రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచే దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల ఓట్లే లక్ష్యంగా సుమారు 67 నుంచి 68 లక్షల ఓట్లను తొలగించేందుకు శ్రీకారం చుట్టడమే కాకుండా, మరో 70 లక్షల ఓట్లను గాలిలో పెట్టి ఓటర్లను గందరగోళానికి గురిచేస్తున్నారు. కుట్రలను తిప్పికొట్టేందుకు రాబోయే 4-5 రోజుల్లో బూత్ స్థాయి కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి..

గ్రామీణ ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తూ పల్లెల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. బుధవారం పాలేరు నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా కూసుమంచి మండలం క్యాంప్ కార్యాలయంలో అర్హులైన 12 మంది దివ్యాంగులకు వందశాతం సబ్సిడీపై మూడు చక్రాల మోటార్ వాహనాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెంలో రూ. 20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నాను. రూ. 61.76 కోట్లతో ప్లలెగూడెంలో సీసీ, బీటీ రోడ్ల తో పాటు వివిధ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పల్లెగూడెంలో ప్రభుత్వ మరియు అసైన్డ్ భూములను ఆక్రమించిన వారి నుంచి వెంటనే స్వాధీనం చేసుకుని, గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలి. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రూ.12 లక్షల నూతన అంగన్‌వాడీ భవనాన్ని కూడా తక్షణమే మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సభలో పింఛన్లు కావాలని అడిగిన మహిళలకు నెల 31వ తేదీలోగా అర్హులైన వయోవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## బాలికల అక్రమ రవాణా కేసులో 33 మందికి శిక్షలు

తెలిపింది.సుమారు నాలుగు నెలల పాటు నిందితుల నియంత్రణలో ఉన్న బాధితురాలు వారి నుంచి తప్పించుకుని సీఐడీ కార్యాలయానికి చేరుకుని ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు వ్యభిచార గృహాలపై దాడులు నిర్వహించారు.దాడుల సందర్భంగా ఏ1 నుంచి ఏ45 వరకు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తొమ్మిది మంది మైనర్ బాలికలతో పాటు పలువురు బాధితులను రక్షించారు. నేరానికి సంబంధించిన కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం శాస్త్రీయ, సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితులపై ఛార్జిషీట్ దాఖలు చేశారు.నిందితుల దారుణ చర్యల కారణంగా శారీరక, మానసిక వేదనకు గురైన తొమ్మిది మంది బాధిత బాలికలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.45 లక్షల పరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. చట్ట ప్రకారం ఇప్పటికే అందిన పరిహారానికి అదనంగా ఈ మొత్తాన్ని చెల్లించాలని పేర్కొంది. పరిహారం చెల్లింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని డీఎల్ఎస్ఏ కార్యదర్శిని ఆదేశించింది. నిందితులపై విధించిన జరిమానా మొత్తాన్ని కూడా బాధితులకు పరిహారంగా అందించాలని కోర్టు సూచించింది.ఈ కేసులో డీఎస్పీలు సురేశ్‌బాబు, కె. శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ కె. బాలరాం రెడ్డి దర్యాప్తు అధికారులు గా వ్యవహరించారు. కోర్టు డ్యూటీ అధికారిగా హెడ్ కానిస్టేబుల్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి (హెచ్‌సీ-2044), కేసు మానిటరింగ్ అధికారిగా సీఐడీ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. సత్యనారాయణరెడ్డి వ్యవహరించారు. ప్రభుత్వ న్యాయవాది, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరెల్ల రమాదేవి కేసును వాదించారు .మహిళలు, బాలికల అక్రమ రవాణా, లైంగిక దోపిడీ వంటి తీవ్రమైన నేరాల్లో శాస్త్రీయ దర్యాప్తు, సమర్థవంతమైన ప్రాసిక్యూషన్‌తో నిందితులకు శిక్షలు పడేలా చేసిన ఈ తీర్పు కీలకమని సీఐడీ మహిళా భద్రత విభాగం పేర్కొంది. బాధితులకు రక్షణ, పునరావాసం, పరిహారం అందించడంతో పాటు నేరస్థులను చట్టం ముందు నిలబెట్టడమే లక్ష్యమన్నారు

## మహిళా అధికారులంటే అంత చులకనా..?: సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ:**

ఓ మహిళా అధికారికి శాశ్వత కమిషన్ ఇవ్వకపోవడంపై భారత కోస్ట్ గార్డ్‌పై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మహిళా అధికారులను అవమానించడాన్ని తాము సహించబోమని పేర్కొంది. శాశ్వత కమిషన్ విషయంలో మంగళవారం ఐసీజీ విడుదల చేసిన విధానం అస్పష్టంగా, ఏకపక్షంగా ఉందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రియాంక త్యాగి అనే అధికారిణికి శాశ్వత కమిషన్ ఇచ్చే అంశంపై రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని ఐసీజీని ఆదేశించింది. లేనిపక్షంలో.. కోర్టు స్వయంగా ఆదేశాలు జారీ చేస్తుందని స్పష్టం చేసింది.షార్ట్ సర్వీస్ కమిషన్ కింద ప్రియాంక త్యాగి ఐసీజీలో 14 ఏళ్లకుపైగా సేవలు అందించారు. అయితే, తనకు శాశ్వత కమిషన్ నిరాకరించి, సర్వీస్ నుంచి తొలగించాలనే అధికారుల నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఆమె గతంలో సుప్రీం కోర్టు ను ఆశ్రయించారు. ఆమెను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని 2024లో సర్వోన్నత న్యాయస్థానం ఐసీజీని ఆదేశించింది. ఈ మేరకు బుధవారం ఆమె అండమాన్ నికోబార్‌లోని యూనిట్‌లో బాధ్యతలు స్వీకరించారు. అయితే.. శాశ్వత కమిషన్ మంజూరుకు సంబంధించి ఐసీజీ మంగళవారం ఓ విధానాన్ని ప్రకటించిందని.. అది చాలా అస్పష్టంగా, ఏకపక్షంగా ఉందని ఆమె తరఫు న్యాయవాది సుప్రీం కోర్టులో వాదించారు.దేశ తూర్పు ప్రాంతంలో సముద్ర గస్తీ కోసం మోహరించిన డోర్నియర్ విమానంలో మొట్టమొదటి మహిళా సిబ్బంది బృందానికి ప్రియాంక త్యాగి కెప్టెన్‌గా వ్యవహరించారు. సీనియారిటీ ప్రకారం అన్ని దళాల్లోనూ పురుష, మహిళా అధికారులతో పోలిస్తే ఆమెకే అత్యధికంగా దాదాపు 4,500 గంటల ఫ్లయింగ్ అనుభవం ఉందని ఆమె తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. సముద్రంలో 300 మందికిపైగా ప్రాణాలను ఆమె కాపాడారని పేర్కొన్నారు. అయితే, ఈ వ్యవహారాన్ని స్త్రీ-పురుష వివక్ష అంశంగా పరిగణించవద్దని, మహిళా అధికారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ఐసీజీకి కొన్ని పరిమితులు ఉన్నాయని అటార్నీ జనరల్ వెంకటరమణి వాదించారు."ఇటువంటి సాంకేతికపరమైన అభ్యంతరాలు చెప్పడం కుదరదు. ఆ మహిళా అధికారికి శాశ్వత కమిషన్ ఇవ్వాలని ఉన్నతాధికారులు ఎప్పటి నుంచో సిఫార్సు చేస్తూ వచ్చారు. కాబట్టి ఐసీజీ ఈ విషయాన్ని పరిగణించి ఉండాల్సింది. పురుషులకు శాశ్వత కమిషన్ ఇస్తున్నప్పుడు.. మహిళా అధికారులకు ఎందుకు ఇవ్వకూడదు? మహిళా అధికారులు ఈ విధంగా అవమానానికి గురికావడాన్ని అనుమతించలేం. కొద్దిగా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించండి. రెండు వారాల్లోపు దీనిపై నిర్ణయం తీసుకోండి. లేదా మేమే తగిన ఆదేశాలు జారీ చేస్తాం" అని త్యాగి పిటిషన్‌పై విచారణను వాయిదా వేస్తూ ధర్మాసనం పేర్కొంది.

# సాంకేతిక విద్యను నిర్వీర్యం చేసే ఆలోచన మానుకోవాలి

**- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం ప్రతిపాదన సరి కాదు**

**- జీవో నం.97ను రద్దు చేసి శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలి**

**- ఏఐఎస్ఎఫ్ కలెక్టరేట్ ముట్టడి విజయవంతం**






**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 19 (భద్రాద్రిన్యూస్):** సాంకేతిక విద్యాశాఖను నిర్వీర్యం చేసే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కె షాహిద్,వరక అజిత్ డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన నిర్వహించి ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నం.97ను రద్దు చేయడంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.సాంకేతిక విద్యను బలోపేతం చేసి, విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యార్థులు ఈసెట్ ప్రవేశ పరీక్ష రాసే అర్హత కోల్పోయి, కార్పొరేట్ కంపెనీల్లో తక్కువ వేతనాలకే పనిచేసే పరిస్థితులు దాపురిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. డిప్లొమా విద్యార్థులకు ఎంతో కాలంగా అమల్లో ఉన్న లాటరల్ ఎంట్రీ విధానాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. 1957 నుంచి ఎంతో మంది సాంకేతిక నిపుణులను తీర్చిదిద్దిన పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను కాపాడుకునేందుకు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ కార్యాలయంలోని పరిపాలన అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు కొరిమి సంజయ్ ,జిల్లా సమితి సభ్యులు ఉమామహేశ్వర్ ,రాజు కమల్ ,షబ్బీర్ ,నాయకులు కోమలి ,మానస ,మన్విత ,శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు





**వైరా,ఆగస్టు 19(, భద్రాద్రి న్యూస్)** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను బుధవారం వైరాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బట్ట కృష్ణ ఫోటోగ్రఫీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సభ్యులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఫోటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ జాక్ మాండే డాగ్యురే చిత్రపటానికి ఫోటోగ్రాఫర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బట్ట కృష్ణ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని తమ నైపుణ్యాలను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఫోటోగ్రఫీ రంగంలో సాంకేతికత రోజురోజుకూ వేగంగా మారుతున్న నేపథ్యంలో ప్రతి ఫోటోగ్రాఫర్ ఆధునిక కెమెరాలు, డిజిటల్ టెక్నాలజీ, నూతన ఎడిటింగ్ విధానాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఫోటోగ్రాఫర్లకు సబ్సిడీపై రుణాలు అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఫోటోగ్రఫీ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. అనంతరం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైరా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఫోటోగ్రఫీ రంగం ప్రాధాన్యతను తెలియజేస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో అసోసియేషన్ సభ్యులు, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎక్కిరాల శ్రీనివాసరావు వైరా మండలం ఫోటోగ్రాఫర్స్ గౌరవ అధ్యక్షులు ఏపూరి రాజారావు, వైరా మండలం ఫోటోగ్రాఫర్స్ కార్యదర్శి కాకాటి వినోద్ కుమార్ కోశాధికారి తెల్ల పుట్ట ప్రసన్నకుమార్ అసోసియేషన్ నాయకులు, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు...

# ఆధార్ పార్టీతోనే బడుగులకు న్యాయం

**- బి.సి ల ఐక్యతే సమాజ ప్రగతికి బలమైన పునాది**

**- 2028 ఎన్నికల్లో అధికారమే ఆధార్ పార్టీ ప్రధాన లక్ష్యం**

**- ఆధార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఈడ శేషగిరిరావు**

**వరంగల్, ఆగస్టు 19( భద్రాద్రిన్యూస్ ):-**

బహుజనులు రాజకీయ కూలీలు కాదని, ఆధార్ పార్టీతోనే బడుగులకు న్యాయం జరుగుతుందని, బి.సి ల ఐక్యతే సమాజ ప్రగతికి బలమైన పునాదని ఆధార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది డా. ఈడ శేషగిరిరావు అన్నారు. బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రం నేచర్ 369 హోటల్ నందు అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఆధార్) పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలను అందలం ఎక్కించాలనే ముఖ్య ఉద్దేశంతో రాజకీయ మనుగడ సాగిస్తున్న ఆధార్ పార్టీని ప్రజలు ఆదరించాలన్నారు.వెనుకబడిన వర్గాలు ఐక్యంగా ఉంటేనే హక్కుల సాధన తో పాటు మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలని, సమాజ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా పనిచేయాలన్నారు. సమాజంలోని అన్ని వర్గాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. బీసీ వర్గాలకు వారి జనాభా నిష్పత్తి కి అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. 2028లో అధికారమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని, ప్రజా సమస్యలపై పోరాటం చేసే ఆసక్తి కలిగిన యువతకు ఆధార్ పార్టీలో అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లో ఆధార్ పార్టీ పోటీ చేసే విధంగా ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు ఆయన తెలిపారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన ఆధార్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆధార్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గట్ల యుగేందర్ గౌడ్, ఆదార్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు, ఎస్సి సెల్ చైర్మన్ ఆంబోజు బుడ్డయ్య, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బండా రాజారాం, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మధు, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నీరటి సత్యం, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు జెట్టి శ్రీనివాస్, పరకాల అసెంబ్లీ మల్లేష్, కొత్తగూడెం ఇంచార్జి ప్రేమ్ దయిల్, ఖమ్మం ఇంచార్జ్ బూర సైదరావు, ఖమ్మం పట్టణ అధ్యక్షులు నక్క అజయ్ పద్మశాలి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గంగుల రాజేందర్ ప్రసాద్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మధు వర్మ నాయక్, రాష్ట్ర నాయకులు తల్లాడ వెంకన్న, మంద హరినాథ్ బాబు, ఖమ్మం జిల్లా నాయకులు సునీల్, నాగరాజు, మొగిలయ్య, రవీంద్ర, శ్రీకాంత్, వరంగల్ జిల్లా నాయకులు అఖిల్, శ్రవణ్, సాగర్, రంజిత్, రాకేష్, శ్యామ్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, బి.సి సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్, మొగిలయ్య ఫౌండేషన్ కార్యదర్శి కూనూరు రంజిత్ గౌడ్, బి.సి సంఘాల నాయకులు మార్క రవి గౌడ్, కంకేటి సాగర్, కూనూరు రాకేశ్, కామగోని శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# దేశీ శిక్షణ పూర్తి చేసుకున్న 39 మంది ఇన్‌పుట్ డీలర్లకు సర్టిఫికెట్ల అందజేత

**- ఇన్‌పుట్ డీలర్లు రైతులకు సాంకేతిక సహాయకులుగా పనిచేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్**

**- ప్రత్యామ్నాయ పంటల సాగు, పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలి**

**- చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**- భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

**- పెండింగ్ దరఖాస్తులను దరఖాస్తుల వారీగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలి**






**చుంచుపల్లి,ఆగస్టు 19 (భద్రాద్రిన్యూస్):** చుంచుపల్లి రైతు వేదికలో బుధవారం దేశీ శిక్షణ కోర్సును పూర్తి చేసుకున్న 39 మంది ఇన్‌పుట్ డీలర్లకు జిల్లా కలెక్టర్ అంకిత్ డిప్లొమా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇన్‌పుట్ డీలర్లు రైతులకు వ్యవసాయ సాంకేతిక సమాచారాన్ని అందించే పారా ఎక్స్‌టెన్షన్ ప్రొఫెషనల్స్‌గా కీలకపాత్ర పోషించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలను రైతులకు చేరవేస్తూ, వారి ఆదాయం పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో పంటల మార్పిడి, ఆయిల్‌పామ్, కూరగాయలు, మిరప తదితర ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు . ఒకే రకమైన పంటలను వరుసగా సాగు చేయడం వల్ల భూసారంపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు, భూసార పరిరక్షణ, సేంద్రియ కర్బనాన్ని పెంపొందించే పద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకునేలా తగిన సాంకేతిక సూచనలు అందించాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో సుమారు 37 శాతం లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో నీటి లభ్యతకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకునేలా సూచనలు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సుమారు 2,300 చెరువుల్లో 35 శాతం కంటే తక్కువ నీటి నిల్వలు ఉన్నందున, మట్టి తేమ, భూసార పరీక్షలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి వినియోగం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి మండలంలో సంబంధిత అధికారులు అందుబాటులో ఉన్నందున వ్యవసాయ శాఖ, నీటిపారుదల, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు, ఇన్‌పుట్ డీలర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు . రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని, ఆయిల్‌పామ్, కూరగాయలు, మిరప తదితర ప్రత్యామ్నాయ పంటల సాగుతో పాటు నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపికపై సూచనలు ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగాన్ని క్రమంగా తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. యూరియా వినియోగాన్ని తగ్గించే దిశగా నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇన్‌పుట్ డీలర్లు తమ వ్యాపారంతో పాటు వ్యవసాయ రంగంలో వస్తున్న సాంకేతిక మార్పులను రైతులకు చేరవేసి అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సహించాలని తెలిపారు. దేశీ శిక్షణలో ప్రతిభ కనబరిచిన గుడిపాటి విజయభాస్కర్ గోల్డ్ మెడల్, అనగారి కళ్యాణ్ సిల్వర్ మెడల్ సాధించినందుకు జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు.

అనంతరం ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలను జిల్లా కలెక్టర్ అంకిత్ తన చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకొని ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవలు, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా భూ భారతి, సాదా బైనామా కింద కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు.

భూ భారతి కింద కార్యాలయానికి వచ్చిన మొత్తం దరఖాస్తులు, స్వీకరించినవి, పరిశీలనలో ఉన్నవి, ధ్రువీకరించినవి, పరిష్కరించినవి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను రికార్డుల ఆధారంగా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా సాదా బైనామా కింద వచ్చిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, పెండింగ్‌లో ఉన్నవి, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయనే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను దరఖాస్తుల వారీగా పరిశీలించిన కలెక్టర్, ప్రతి దరఖాస్తు ఎందుకు పెండింగ్‌లో ఉంది, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టారు, ఇంకా ఏ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందనే వివరాలను తహసీల్దార్ నాగరాజును అడిగి తెలుసుకున్నారు. అవసరమైన విచారణ, రికార్డుల పరిశీలన, క్షేత్రస్థాయి పరిశీలన, సంబంధిత నివేదికల ప్రక్రియలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే పరిష్కరించిన భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను కూడా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా దరఖాస్తులను నిబంధనల ప్రకారం విచారణ నిర్వహించి పరిష్కరించారా, సంబంధిత రికార్డులు, ఆధారాలను పరిశీలించారా, అవసరమైన నివేదికలు తీసుకున్నారా అనే అంశాలను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోరాదని, ప్రతి దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం మాత్రమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సాదా బైనామా దరఖాస్తుల విషయంలో భూమికి సంబంధించిన రికార్డులు, హక్కులు, ఇతర సంబంధిత వివరాలను నిశితంగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన పత్రాలు లేదా సమాచారం లోపించిన సందర్భంలో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేసి, తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి వారి విధులు, బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి రోజువారీగా వచ్చే ప్రజల సంఖ్య, స్వీకరిస్తున్న దరఖాస్తులు, వాటి నమోదు, పరిశీలన, పరిష్కార ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తదితర ధ్రువీకరణ పత్రాల కోసం వస్తున్న దరఖాస్తుల సంఖ్య, పరిష్కారానికి పడుతున్న సమయం, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను నిర్ణీత కాలపరిమితిలో జారీ చేయాలని ఆదేశించారు. ఆన్‌లైన్‌లో నమోదైన దరఖాస్తుల ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ భూములు, హక్కులు, ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయాలను ఆశ్రయిస్తారని, వారి దరఖాస్తులను నిబంధనల మేరకు పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించడం అధికారుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . ఏ దరఖాస్తును కూడా అనవసరంగా పెండింగ్‌లో ఉంచరాదని, ప్రతి దరఖాస్తును దరఖాస్తుల వారీగా పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, జాప్యానికి గల కారణాలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని తహసీల్దార్, సిబ్బందికి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో సుభాషిని, ఫెసిలిటేటర్ డేవిడ్ జైపాల్ రావు, వ్యవసాయ శాఖ ఏవోలు, వ్యవసాయ శాఖ అధికారులు, ఇన్‌పుట్ డీలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**







**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 19 (భద్రాద్రిన్యూస్ ):-** ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా ఐడీఓసీ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లోని వ్యత్యాసాలను గుర్తించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తైన అనంతరం మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత తేదీ, సమయంలో హాజరై పౌరసత్వాన్ని నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించాలని, అలాగే అక్టోబర్ 15 వరకు నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో చేపడుతున్న చర్యలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రాష్ట్ర స్థాయికి పంపాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సులభంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై విస్తృతంగా అవగాహన కల్పించి, అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత సమయంలో హాజరయ్యేలా చూడాలని సూచించారు. నోటీసుల జారీ, క్లెయిమ్‌లు-- అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం తదితర ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తూ, నిర్ణీత కాలపరిమితిలో ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియకు సంబంధించిన స్థితిగతులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియలో గుర్తించిన వివరాల్లోని వ్యత్యాసాలు **(Anomalies)**, మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను నియోజకవర్గాల వారీగా వివరించారు. పినపాక నియోజకవర్గంలో 39,670 వివరాల్లో వ్యత్యాసాలు (అనామలీస్), 16,421 నో మ్యాపింగ్, ఇల్లెందు నియోజకవర్గంలో 37,660 వివరాల్లో వ్యత్యాసాలు, 5,656 నో మ్యాపింగ్, కొత్తగూడెం నియోజకవర్గంలో 46,743 వివరాల్లో వ్యత్యాసాలు, 23,428 నో మ్యాపింగ్ ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో 28,994 వివరాల్లో వ్యత్యాసాలు, 7,361 నో మ్యాపింగ్, భద్రాచలం నియోజకవర్గంలో 27,162 వివరాల్లో వ్యత్యాసాలు, 7,340 నో మ్యాపింగ్ ఉన్నట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 1,80,229 వివరాల్లో వ్యత్యాసాలు **(Anomalies)**, 60,206 నో మ్యాపింగ్ ఉన్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి జిల్లా కలెక్టర్ అంకిత్ వివరించారు. డిజిటైజేషన్ ప్రక్రియలో ఎదురవుతున్న అంశాలను నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తూ, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ధ్రువపత్రాల స్వీకరణకు తేదీ, సమయాలను ముందుగానే ఖరారు చేయాలని అధికారులకు సూచించారు. ఆయా కేంద్రాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు. అధికారులకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవసరమైన శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి దశలోనూ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, కాలపరిమితులకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల విభాగం సూపరిండెంట్ రంగ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫోటోగ్రఫీ డే వేడుకలు



**పాల్వంచ, ఆగస్టు19 (భద్రాద్రి న్యూస్):** పాల్వంచ ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని హైస్కూల్ రోడ్డులో గల స్వాతి స్టూడియో వద్ద బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు ఘనంగా జరిగాయి. కెమెరా సృష్టికర్త డాగ్యురే చిత్ర పటానికి సీనియర్ ఫోటోగ్రాఫర్ లు రాము, సుభాని లు పూల మాలలు వేసి ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ జెండాను ఎగుర వేశారు.తెలంగాణ తల్లి గీతాన్ని ఆలపించారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకంటూ కష్టమర్లకు నాణ్యమైన సేవలు అందించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యం, సుధాకర్, భద్రం, శరత్, అప్పారావు, శేఖర్, రాజారావు, చందు, రఫీ, కార్తీక్ , కుమార్ లతో పాటు పట్టణ, మండల వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు..

# బాధిత కుటుంబాలకు భరోసా..

**- మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ పరామర్శ**

**- ఫారెస్ట్ అధికారి నవీన్ దశదిన కర్మకు హాజరు**

**- జమ్ము పార్ధివదేహానికి పూలమాల వేసి నివాళులు**





**కారేపల్లి, ఆగస్టు 19 (భద్రాద్రి న్యూస్ రాములు):** కారేపల్లి మండలంలో వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ బుధవారం పలు కుటుంబాలను పరామర్శించి వారికి భరోసా కల్పించారు. వెంకటయ్య తండాకు చెందిన మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ బానోత్ దేవుల నాయక్ కుమారుడు, ఫారెస్ట్ అధికారి బానోత్ నవీన్ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన రాములు నాయక్.. నవీన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తండా గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్ పెద్దమ్మ వాంకుడోత్ జమ్ము పార్ధివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ రైతుబంధు కన్వీనర్ హన్మకొండ రమేష్, మాజీ సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సర్పంచులు అంగోత్ మత్రు, బానోత్ కుమార్, ప్రియాంక, మాజీ సర్పంచులు భూక్య రంగారావు, బానోత్ రాందాస్, కుర్సం సత్యనారాయణ, బానోత్ రాందాస్ సంధ్య, వాంకుడోత్ కృష్ణ, మాజీ ఎంపీటీసీ మూడ్ మోహన్ జ్యోతి, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్నతో పాటు నాయకులు బత్తుల శ్రీనివాస్, అడపా పుల్లారావు, కోటప్పారావు, బబ్బుల ఉపేందర్, భూక్య రాంకిషోర్, బానోత్ రాజేష్, బానోత్ కోటి, ధరావత్ వికాస్, వాంకుడోత్ సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నా.. జీఓను రద్దు చేయాలని డిమాండ్!






**భద్రాద్రి న్యూస్, ఇమ్మానుయేల్ :** తెలంగాణలో పాలిటెక్నిక్ విద్యను ఐటీఐ (ITI), స్కిల్ యూనివర్సిటీలలో విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన 'శక్తి స్కీమ్' మరియు సంబంధిత జీఓను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మధిర పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు బుధవారం ఆందోళన చేపట్టారు. ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాల నుంచి ర్యాలీగా బయలుదేరి మధిర పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను ఇతర సంస్థల్లో విలీనం చేయడం వల్ల విద్యార్థులకు నష్టం కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే 'శక్తి స్కీమ్'ను, సంబంధిత జీఓను రద్దు చేసి పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ ఆందోళనలో విద్యార్థులు, ఎస్ ఎఫ్ ఐ నాయకులు పాల్గొన్నారు.

# మద్దులపల్లిలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు జయప్రదం చేయాలి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు పిలుపు**



**కామేపల్లి,ఆగస్టు19 (భద్రాద్రి న్యూస్):** దేశ ఆధునీకరణకు, సాంకేతిక విప్లవానికి బాటలు వేసిన భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఈ నెల 20వ తేదీన మద్దులపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించనున్నట్లు కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధికి రాజీవ్ గాంధీ అందించిన సేవలు అమోఘమైనవని, ఆయన ఆశయాలను స్మరించుకుంటూ ఈ జయంతి వేడుకల లో అత్యంత వైభవంగా పాల్గొనాలని వారు అన్నారు కార్యకర్తలను చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరిపై ఉందన్నారు. మద్దులపల్లి వేదికగా జరిగే ఈ కార్యక్రమానికి కామేపల్లి మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు,ఉప సర్పంచులు,వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు గ్రామ శాఖ అధ్యక్షులు స్వచ్ఛందంగా,భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు.అందరూ సమన్వయంతో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి

**- ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టాలి**

**- లాటరల్ ఎంట్రీ అవకాశాలను కొనసాగించాలి**

**- శక్తి విధానాన్ని వెనక్కి తీసుకుని ఎస్‌బీటీఈటీని బలోపేతం చేయాలి**

**- పీవైఎల్ రాష్ట్ర నాయకులు భూక్య శివ నాయక్**




**కారేపల్లి, ఆగస్టు 19 (భద్రాద్రి న్యూస్ రాములు):** తెలంగాణలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించడంతో పాటు సాంకేతిక విద్యను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) తెలంగాణ రాష్ట్ర నాయకులు భూక్య శివ నాయక్ డిమాండ్ చేశారు. కారేపల్లి మండల పరిధిలోని ఎస్సీ వసతి గృహ విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, వాటి బాధ్యతలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే విధానాలను అవలంబించడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్య దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్య విధానంలోకి తీసుకెళ్లే చర్యలను తక్షణమే నిలిపివేయాలని కోరారు. జీవో నంబర్ 97/2026లో పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను విలీనం చేసే ఉద్దేశం లేదని ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వ విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంజినీరింగ్‌లో ప్రవేశానికి ఉపయోగపడే లాటరల్ ఎంట్రీ అవకాశాలను కొనసాగించాలని, వాటిని కోల్పోయే పరిస్థితి లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రాష్ట్రంలోని సాంకేతిక విద్యకు కీలకమైన స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌బీటీఈటీ) పాత్రను కొనసాగిస్తూ మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వం తీసుకురావాలని చూస్తున్న శక్తి విధానం వల్ల విద్యార్థులు ఉన్నత విద్యలోకి వెళ్లే అవకాశాలు దెబ్బతినే ప్రమాదం ఉందని శివ నాయక్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని శక్తి విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అమలు చేస్తున్న జీవో నంబర్ 97/2026ను తక్షణమే వెనక్కి తీసుకుని రద్దు చేయాలని, ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటీకరణకు అప్పగించే చర్యలను నిలిపివేయాలని పీవైఎల్ తరఫున భూక్య శివ నాయక్ డిమాండ్ చేశారు.

# తండ్రి బాటలో తనయ.. మనీషా లక్ష్మి రాజకీయ పయనం

**- వైరా నియోజకవర్గంలో విస్తృత పర్యటనలు**

**- ప్రజలతో మమేకం.. బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యం**



**కారేపల్లి, ఆగస్టు 19 (భద్రాద్రి న్యూస్ రాములు):** దివంగత బీఆర్ఎస్ పార్టీ మాజీ వైరా ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ నాయక్ అడుగుజాడల్లో ఆయన తనయ బానోత్ మనీషా లక్ష్మి రాజకీయంగా ముందుకు సాగుతున్నారు. తండ్రి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వైరా నియోజకవర్గంలో తనదైన రాజకీయ ప్రస్థానానికి బాటలు వేసుకుంటున్నారు.
మదన్ లాల్ నాయక్ గతంలో ప్రజలతో మమేకమై పనిచేసిన తీరును స్ఫూర్తిగా తీసుకున్న మనీషా లక్ష్మి ప్రస్తుతం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. గ్రామాలకు వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకోవడం, వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు అవసరమైన సందర్భాల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు.

**ప్రజల కష్టసుఖాల్లో తోడుగా..**

రాజకీయాలు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ప్రజల మధ్య ఉండాలనే లక్ష్యంతో మనీషా లక్ష్మి గ్రామాల పర్యటనలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. పేదలు, మహిళలు, యువత, రైతులు, పార్టీ కార్యకర్తలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. కష్టకాలంలో అండగా ఉంటానంటూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు.

**కార్యకర్తలకు అందుబాటులో..**

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తలను కలుసుకుని వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. యువతను పార్టీ వైపు ఆకర్షించేలా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.

**తండ్రి ఆశయాలే స్ఫూర్తిగా..**

దివంగత ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ నాయక్ ప్రజల కోసం చేసిన సేవలు, వైరా నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషిని మనీషా లక్ష్మి తన రాజకీయ ప్రస్థానానికి స్ఫూర్తిగా తీసుకుంటున్నట్లు ఆమె సన్నిహితులు చెబుతున్నారు. తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని పేర్కొంటున్నారు.

**పెరుగుతున్న ప్రజల ఆదరణ..**

మనీషా లక్ష్మి చేపడుతున్న గ్రామాల పర్యటనలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని బీఆర్ఎస్ శ్రేణులు చెబుతున్నాయి. ముఖ్యంగా మదన్ లాల్ నాయక్ అభిమానులు, పాత కార్యకర్తలు ఆమెను ఆత్మీయంగా పలకరిస్తూ తమ మద్దతు తెలియజేస్తున్నారని పేర్కొంటున్నారు. దీంతో వైరా నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో మనీషా లక్ష్మి పేరు చర్చనీయాంశంగా మారుతోంది.

**అధిష్ఠానం పిలుపుపై ఆసక్తి..**

పార్టీ అధిష్ఠానం నుంచి వచ్చే పిలుపు కోసం మనీషా లక్ష్మి ఎదురుచూస్తున్నట్లు సమాచారం. పార్టీ అప్పగించే ఏ బాధ్యతనైనా సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె అనుచరులు చెబుతున్నారు. తండ్రి బానోత్ మదన్ లాల్ నాయక్ ప్రజలతో ఏర్పరుచుకున్న అనుబంధాన్ని కొనసాగిస్తూ బీఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గంలో మరింత బలం చేకూర్చే దిశగా ఆమె అడుగులు వేస్తున్నారని అంటున్నారు. ప్రజల మధ్య ఉండటం, వారి సమస్యలను వినడం, కష్టకాలంలో అండగా నిలవడం, పార్టీ కోసం పనిచేయడం అనే విధానంతో మనీషా లక్ష్మి సాగిస్తున్న రాజకీయ ప్రస్థానం రానున్న రోజుల్లో ఏ మలుపు తిరుగుతుందన్న దానిపై వైరా నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. తండ్రి బాటలో తనయగా ఆమె చేస్తున్న ప్రజా పర్యటనలు బీఆర్ఎస్ పార్టీకి ఎంతవరకు బలాన్ని చేకూరుస్తాయో వేచి చూడాలి.

# సాతానిగూడెంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

**- పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నాం**

**- గ్రామ సర్పంచ్ రెడ్యా నాయక్**



**కామేపల్లి,ఆగస్టు 19 (భద్రాద్రి న్యూస్):-** పరిసరాల పరిశు భ్రతతోనే ప్రజల ఆరోగ్యం భద్రంగా ఉంటుందని, గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ ముఖ్య ధ్యేయమని సాతానిగూడెం గ్రామ సర్పంచ్ రెడ్యా నాయక్ తెలిపారు. మండల పరిధిలోని సాతానిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో బుధవారం పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించారు.ఈ పారిశుధ్య పనులను గ్రామ సర్పంచ్ రెడ్యా నాయక్, పంచాయతీ కార్యదర్శి లావణ్య దగ్గరుండి పర్యవేక్షించారు.
?ఈ సందర్భంగా కాలనీలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడంతో పాటు,డ్రైనేజీల్లో నీరు సజావుగా సాగేలా మల్టీపర్పస్ వర్కర్లతో ప్రత్యేకంగా పూడిక తీత పనులను చేపట్టారు.ఈ పనులను పరిశీలించిన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ. డబుల్ బెడ్‌రూమ్ కాలనీవాసులకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు చర్యగా ఈ పారిశుధ్య డ్రైవ్‌ను చేపట్టినట్లు తెలిపారు.కాలనీలో ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.
?గ్రామంలో ఎదురవుతున్న ప్రాథమిక సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి,వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు పంచాయతీ పాలకవర్గం నిరంతరం కృషి చేస్తోందని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు కూడా ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను వీధుల్లో వేయకుండా పంచాయతీ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, మల్టీపర్పస్ వర్కర్లు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**- సీనియర్ ఫోటోగ్రాఫర్లకు ఆత్మీయ సన్మానం**



**కామేపల్లి,ఆగస్టు 19 (భద్రాద్రి న్యూస్):-** తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కామేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో 'ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ' వేడుకలను బుధవారం కొత్త లింగాల వద్ద అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రాంగణంలో సంఘం జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ వేడుకలకు మండల ప్రెసిడెంట్ వరికొల్లు ఉపేందర్, సెక్రటరీ షేక్ జహీర్, ట్రెజరర్ వరికొల్లు నగేష్ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న అనేక ఘట్టాలను,మధుర జ్ఞాపకాలను తమ కెమెరాల్లో బంధించి భవిష్యత్తు తరాలకు అందించే ఫోటోగ్రాఫర్ల సేవలు అభినందనీయమని కొనియాడారు.

**?సీనియర్లకు ఘన సన్మానం**

రంగంలో సుదీర్ఘకాలంగా సేవలు అందిస్తూ, సంఘం అభివృద్ధికి కృషి చేసిన సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఈ సందర్భంగా శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు శ్రీను (ముచ్చర్ల), రాఘవయ్య (పండితాపురం), హుస్సేన్ (గోవిందరాల), కామా వెంకన్న (కామేపల్లి),బండి వెంకన్న (కామేపల్లి)లతో పాటు ప్రతికూల పరిస్థితులను తట్టుకుని రంగానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన మహిళా ఫోటోగ్రాఫర్ షేక్ జహీరా బేగం ఉన్నారు. ?ఈ వేడుకల్లో అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి వరికోల్లు లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులు రాయల రాఘవయ్య ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. వారితో పాటు సంఘ సభ్యులు గురుమూర్తి,శంకర్, జలీల్,రవీందర్, మహేందర్,ఆరిఫ్, కోటి,రవి,సాయి మండలంలోని ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొత్త లింగాల కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షుడు ఉపాధ్యక్షులు కార్యదర్శులను ఘనంగా సత్కరించిన జిల్లా మండల నాయకులు**



**కామేపల్లి,ఆగస్టు 19 (భద్రాద్రి న్యూస్):** ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ అధ్యక్షునిగా పగిడపల్లి కాటయ్య, ఉపాధ్యక్షునిగా ఎరకల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వారిని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,జిల్లా సెక్రటరీ షేక్ ఫతే మహమ్మద్,జిల్లా నాయకులు తోటకూరి శివయ్య మాట్లాడారు.పార్టీ బలోపేతానికి నూతన కార్యవర్గం అంకితభావంతో పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎడ్లపల్లి శేషగిరిరావు,బైరెడ్డి యుగంధర్ రెడ్డి, కమటం వెంకటేశ్వర్లు, దుద్దుకూరి నాగేశ్వరరావు, గొడవర్తి సత్యనారాయణ, వార్డు మెంబర్ బొట్టు సతీష్, నాయకులు పండగ కోటి,గుండ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఎక్కడి పారిశుధ్యం అక్కడే

- అధికారుల.. పట్టి పట్టనట్టు..
- సర్పంచులు కన్నెత్తి చూడరు వైనం
- పొంచి ఉన్న సీజనల్ వ్యాధులు
- ప్రజలు ప్రవేట్ ఆసుపత్రుల పాలు
- జిల్లా అధికారుల పరిశీలన లోపంతో పట్టించుకోని మండల అధికారులు
- ఇంకనైనా మండల అధికారుల పై జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి ఎలాంటి ఆదేశాలు ఇస్తారో వేచి చూడాల్సిందే

**కామేపల్లి,ఆగస్టు 19 (భద్రాద్రి న్యూస్):-** వర్షాకాలం కావడంతో మండలంలో పలు చోట్ల గ్రామాల్లో పారిశుధ్యం కంపు కొడుతుంది... ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా అటు అధికారులు...ఇటు సర్పంచులు... ఉదాసీనంగా వ్యవహరించడంతో సీజనల్ వ్యాధులతో పాటు విష జ్వరాలు పొంచి ఉన్నాయి. గ్రామ ప్రజలు వ్యాధుల పాలు అయ్యి ప్రైవేట్ ఆస్పత్రుల లో చేరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని గ్రామాలలో అక్కడక్కడ వినికిడి వినిపిస్తూ వస్తుంది. మండల కేంద్రమైన కామేపల్లి లో పలు వీధులు అపరిశుభ్రంతో దర్శనమిస్తున్నాయి. ఈ గ్రామంలో ఆస్పత్రి సమీపంలో ఉన్న బస్టాండ్ కు వీధి కుక్కలకు నివాసంగా మారింది.ఈ బస్టాండ్ లో చెత్త ను పరిశుభ్రం చేయకుండా ఉండటంతో పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. అయినా పట్టించుకోనే నాథుడు లేకుండా పోయారు. అదేవిధంగా రామకృష్ణ పురం, ఊట్కూర్, గోవింద్రాల గరిడేపల్లి నెమలి పూరి బర్లగూడెం పింజరమడుగు టేకుల తండా అక్కడక్కడ తదితర పలు గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. మండలంలో గ్రామాల్లో



పారిశుధ్యం మెరుగుపరచాలని మండల పంచాయతీ అధికారి కనీసం ఏ గ్రామం సందర్శించిన దాఖలాలు లేవు శానిటేషన్ ఈ కాలంలో దోమల నివారణకు మెరుగుపరచడానికి ఆయన ఇప్పుడు వరకు తీసుకున్న చర్యలు కూడా కనిపించడం లేదు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు కూడా విధులకు వస్తున్నామా,వెళుతున్నామా అనే ఆలోచనలతో పనిచేస్తున్నట్లు కనిపిస్తుంది తప్ప తాము ఎక్కడ ఉద్యోగం చేస్తే అక్కడ సొంత గ్రామపంచాయతీ లాగా అభివృద్ధిపై కనీసం ఆలోచన చేయకపోవడం బాధాకరమని పారిశుద్ధాన్ని మెరుపరచకపోవడం విచారకరం. మనీ ఇప్పటికైనా అధికారులు సర్పంచులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్యన్ని మెరుగుపరచాలని ప్రజలను దోమల భారీ నుండి కాపాడాలని ఆయా పాలు గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై జిల్లా



కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి మండల అధికారుల లోపాతో పరివేక్షణ చేయకుండా ఉన్న దానిపై ఎలాంటి ఆదేశాలు ఇస్తారో వేచి చూడాల్సిందే అని ప్రజల కు న్యాయం జరుగుతుందా లేదా అని ప్రజల్లో ఒక ఇనికిడి వినిపిస్తుంది







# నవీన్ నాయక్ దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నివాళి

- చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే
- కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించిన మాలోత్ రాందాస్ నాయక్
- నవీన్ నాయక్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

**సింగరేణి, ఆగస్టు 19 (భద్రాద్రి న్యూస్ రాములు):** సింగరేణి మండల మాజీ ఎంపీపీ బానోత్ దేవులా నాయక్ కుమారుడు, అటవీ శాఖలో బీట్ అధికారిగా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన స్వర్గీయ బానోత్ నవీన్ నాయక్ దశదిన కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరై ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నవీన్ నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే.. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నవీన్ నాయక్ మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా స్తంభాద్రి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా నియోజకవర్గ పీసీసీ సభ్యుడు వద్దే నారాయణరావు, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్, అడ్డగోడ ఐలయ్య, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మద్దిని శ్రీనివాసరావు, సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే సింగరేణి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నవీన్ నాయక్ చిత్రపటానికి నివాళులర్పించారు.



# కలం పట్టిన చేతి నుంచి ప్రజాసేవ వరకు.. ప్రజల గుండెల్లో నిలిచిన గిరిజన నాయకుడు వీరన్న

- కలయోధుడి నుంచి ప్రజాసేవకుడిగా.. ప్రజాక్షేత్రమే జీవితంగా ముందుకు సాగుతున్న వీరన్న

**కారేపల్లి, ఆగస్టు 19 (భద్రాద్రి న్యూస్ రాములు):** సామాన్య కుటుంబంలో జన్మించి, డిగ్రీ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసి, ప్రజా సమస్యలపై కలం ఎక్కుపెట్టి పాత్రికేయుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన వీరన్నది ప్రత్యేకమైన ప్రజా ప్రయాణం. ఒకప్పుడు సమస్యలను వార్తల రూపంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఆయన.. నేడు అదే సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్య నిలబడి పోరాడుతున్న ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారు. మండలంలోని మారుమూల గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన వీరన్నకు అప్పటినుంచే ప్రజలతో బలమైన అనుబంధం ఏర్పడింది. 'ప్రజల కోసం పనిచేయాలి' అనే ఆలోచన ఆయనను రాజకీయాల వైపు నడిపించింది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ స్ఫూర్తితో ముందుండి పోరాడిన ఆయన.. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా అదే నిబద్ధతతో ప్రజా సమస్యలపై తన పోరాటాన్ని కొనసాగించారు. మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్‌కు సన్నిహితంగా ఉంటూ ఆయన రాజకీయ ప్రస్థానంలో తన వంతు పాత్ర పోషించారు. అనంతరం పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో కీలకంగా వ్యవహరించారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజల మధ్య ఉండటమే తన రాజకీయానికి అసలైన అర్థమని భావించే వీరన్న.. గత పదిహేనేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువయ్యారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం, మృతుల కుటుంబాలకు బియ్యం అందించడం, అవసరమైన వారికి అండగా నిలవడం వంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఎన్నికల్లో గెలుపోటములు రాజకీయ నాయకుడి ప్రయాణంలో సహజమే అయినప్పటికీ.. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించడం మాత్రం సేవతోనే సాధ్యమని వీరన్న తన ప్రస్థానంతో నిరూపిస్తున్నారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. రాజకీయంగా ప్రతికూల పరిస్థితులు ఎదురైనా ప్రజల మధ్య నుంచి ఆయన వెనక్కి తగ్గకుండా ప్రజా సమస్యలనే తన ప్రధాన ఎజెండాగా చేసుకుని ప్రశ్నిస్తూనే ఉన్నారు. జర్నలిస్టుగా ఉన్న సమయంలో సమస్యలను కలంతో ప్రశ్నించిన వీరన్న.. ప్రజా జీవితంలోకి వచ్చిన తర్వాత అదే సమస్యలపై ప్రజలను కలుపుకొని పోరాటం చేస్తున్నారు. కేసులు, రాజకీయ ఒత్తిళ్లు, కక్షసాధింపులు తనను భయపెట్టలేవని స్పష్టం చేస్తూ.. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతును మరింత బలంగా వినిపిస్తున్నారు.

**మట్టిలో పుట్టిన మాణిక్యంలా..**

సామాన్య కుటుంబం నుంచి వచ్చిన ఓ యువకుడు కలాన్ని ఆయుధంగా చేసుకుని పాత్రికేయుడిగా ఎదిగి, ప్రజా ఉద్యమకారుడిగా నిలిచి, రాజకీయాల్లో ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన ప్రస్థానం వీరన్నది. పదవి ఉన్నా లేకపోయినా ప్రజలతో ఉండటం, ఎన్నికల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలపై నిలబడటం ఆయన ప్రత్యేకతగా



నిలుస్తోంది. కలం పట్టిన చేతులు ప్రజల కోసం ఆగవు.. పదవి పోయినా ప్రజలతో బంధం తెగదు.. ఎన్నికల్లో ఓటమి ఎదురైనా ప్రజలపై నమ్మకం చెదరదు. అందుకే వీరన్నకు ప్రజాక్షేత్రమే జీవితం.. ప్రజాసేవే లక్ష్యం.. ప్రజలే బలం అని స్థానికులు, రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# చరిత్రను కళ్లముందుంచేది ఫోటోగ్రఫీ..

- ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా.. లూయిస్ డాగురెకు నివాళి
- మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకోవాలి: పసుపులేటి కృష్ణారావు



**భద్రాద్రి న్యూస్, దమ్మపేట ఆగస్టు 19:**కాలానికి అద్దం పడుతూ మధుర జ్ఞాపకాలను పదిలంగా భద్రపరిచే ఛాయాచిత్రకళను ప్రతి ఫోటోగ్రాఫర్ గౌరవించాలని సీనియర్ ఫోటోగ్రాఫర్, ఛాయా ఫోటో స్టూడియో అధినేత పసుపులేటి కృష్ణారావు అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా దమ్మపేటలోని తన స్టూడియోలో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి వేడుకలు నిర్వహించారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.. ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. జీవితంలోని మధుర జ్ఞాపకాలను కెమెరా ద్వారా బంధించి భావితరాలకు అందించే ఫోటోగ్రాఫర్ల సేవలు అభినందనీయమన్నారు. డిజిటల్ యుగంలో వస్తున్న సరికొత్త సాంకేతికత, ఆధునిక నైపుణ్యాలను అందిపుచ్చుకుంటే ఫోటోగ్రఫీ రంగంలో మరింత రాణించవచ్చన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు నల్లగట్ల సత్యంబాబు, ఎస్.కె. రహీం, కట్టం రామకృష్ణ, గట్ల శ్రీనివాసరావు, దాసరోజు రామారావు, దాసరోజు హరీష్, కీసర వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిజాన్ని ఎవరు దాచలేరు...

- తప్పుడు ప్రచారానికి చెంపపెట్టు..
- ప్రజా తీర్పే అంతిమం: దొడ్డా రమేష్



**భద్రాద్రి న్యూస్, దమ్మపేట:** బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై నమోదైన కేసులో సరైన ఆధారాలు లేవని హైకోర్టు కేసును కొట్టివేయడం నిజం గెలిచినట్లేనని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్ అన్నారు. రేగా కాంతారావుపై సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను ఖండించారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, కార్యకర్తలకు అండగా నిలిచే నాయకుడిగా రేగా కాంతారావు ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. రాజకీయ విమర్శలు సహజమే అయినప్పటికీ వ్యక్తిగత ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను పరిశీలించాలన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, చివరకు ప్రజల తీర్పే అంతిమమని అన్నారు. సోషల్ మీడియా పోస్టులు రేగా కాంతారావు స్థాయిని నిర్ణయించలేవని, ప్రజలతో ఉన్న అనుబంధం, ప్రజాసేవ, సమస్యలపై సాగించిన పోరాటాలే ఆయన రాజకీయ ప్రస్థానానికి కొలమానమని దొడ్డా రమేష్ పేర్కొన్నారు.

# కేజీబీవీ అన్నపురెడ్డిపల్లి లో డే వాచ్మెన్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

- అన్నపురెడ్డిపల్లి మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 19 (భద్రాద్రి న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అన్నపురెడ్డిపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన డే వాచ్మెన్ (మహిళ) పోస్టు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అన్నపురెడ్డిపల్లి మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి ఉండటంతో పాటు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అలాగే అభ్యర్థులు అన్నపురెడ్డిపల్లి మండల స్థానికత కలిగి ఉండాలని, అర్హతలు కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ సమగ్ర శిక్ష నిబంధనల మేరకు నిర్వహించబడుతుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను 22వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు కేజీబీవీ అన్నపురెడ్డిపల్లి పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ కు తమ దరఖాస్తులను సమర్పించాలని మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ కోరారు.

# ప్రతి ఫోటో చాలా అమూల్యమైనది

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**నేలకొండపల్లి , ఆగస్టు 19 (భద్రాద్రి న్యూస్) :** నేలకొండపల్లి మండలం లో పర్యటించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని కలిసిన నేలకొండపల్లి మండల ఫోటో విడియో అసోసియేషన్ కి ఈరోజు ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా నేలకొండపల్లి మండల ఫోటో ఒ విడియో గ్రాఫర్ అసోసియేషన్ సంఘం సభ్యులు కలిసారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు శుభాకాంక్షలు తెలిపారు,మా వద్ద ఉన్న ఫోటో కేమెరా తీసుకోని ఫోటో కేమెరా పట్టుకోని ఫోటో తీసారు మీరు తీసే ప్రతి ఫోటో చాలా అమూల్యమైనది అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు జెర్రపోతుల సత్యనారాయణ,మాజీ కార్యదర్శి కొమ్మూరి నరేష్,జెర్రపోతుల అంజనీ,చందు, మంత్రి గారిని కలిసారు.....